ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -117 పేజీలు - 04 వెల - 04/- సోమవారం 10 ఫిబ్రవరి 2025

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

# 31 మంది మావోయిస్టుల మృతి

- ఇద్దరు జవాన్లు మృతి
- హతుల్లో మావోయిస్టు అగ్రనేతలు?
- 20 మంది పురుషులు, 11మంది మహిళలు ఉన్నట్లు గుర్తింపు
- నారాయణపూర్ జిల్లా కేంద్రానికి మృతదేహాల తరలింపు
- బలగాలపై హోం మంత్రి అమిత్‌షా ప్రశంసలు
- వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని ప్రతిన



**ఛత్తీస్ గఢ్ ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి :** ఛత్తీస్ గఢ్ లో ఆదివారం ఉదయం మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో ఎదురుకాల్పులు జరగగా 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత 12 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే, ఘటనా స్థలంలో మరిన్ని మృతదేహాలను గుర్తించామని, ఇప్పటి వరకు 31 మంది చనిపోయారని వివరించారు.

మిగతా 2లో

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో

# నలుగురి అరెస్టు

- ఆధారాలు ముందుపెటి ప్రశ్నించిన అధికారులు
- విచారణలో నీళ్లు నమిలిన నిందితులు
- 20 వరకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి



అమరావతి, **ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదులపై నమో దైన కేసులో కీలక అడుగు పడింది. ఉత్తరా ఖండ్ రాష్ట్రం రూర్కీలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విపిన్' జైన్, సామిల్ జైన్, శ్రీకాళహస్తి సమీపంలోని పెను బాకలో ఉన్న శ్రీవైష్ణవి డెయిరీ ప్రైవేట్ లిమి టెడ్ సీఈవో అపూర్వ బావడా, తమిళనాడు. రాష్ట్రం దిండిగల్లోని ఏఆర్ డెయిరీ ఎండీ డా. రాజు రాజశేఖరన్లను సిట్ అధికారులు ఆది వారం సాయంత్రం తిరుపతిలో అరెస్టు చేశారు. రాత్రి 10.30కు రెండో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి నివాసంలో నిందితులను ప్రవేశ పెట్టారు. వారికి ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాబిచ్చారు. ఈ కేసులో ఇవే తొలి అరెస్టులు, వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయా రీడి కల్తీ నెయ్యి సరఫరా చేశారనే ఫిర్యాదుపై గతేడాది సెప్టెంబరు 25న

మిగతా 2లో

## జలవనరుల శాఖలో

# ప్రాజెక్టు టూరిజం!

- పర్యాటక శాఖ భాగస్వామ్యంతో
- ప్రైవేటు సంస్థలకూ ఆహ్వానం
- సోలార్ ప్యానళ్లతో విద్యుదుత్పత్తి
- ఫ్లోటింగ్ సోలర్ ప్యానళ్లు ఏర్పాటు
- ఆదాయార్జనకు ప్రణాళికలు



**అమరావతి,ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి** జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఆదాయార్జనపై దృష్టి సారిస్తున్నారు. ఇందుకోసం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. టెంపుల్ టూరిజం తరహాలో ప్రాజెక్టు టూరిజాన్ని అభివృద్ధి చేయాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం వల్ల అదనపు ఆదాయం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇం దుకోసం పర్యాటక శాఖ భాగస్వామ్యంతో పా టు ప్రైవేటు సంస్థలనూ ఆహ్వానించాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టు ప్రాంతం, కాలువ గట్ల వద్ద సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయ డం ద్వారా విద్యుదుత్పత్తిని చేపట్టడంతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని భావిస్తున్నారు. ఇదే సమయంలో అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ప్యానళ్లను నదీ జలాలు, ప్రాజెక్టుల వద్ద ఏర్పాటు చేయడం ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని చేయవచ్చని యోచిస్తున్నారు.

## అనంతపురం జిల్లాలో

# దార్ గ్యాంగ్ కలకలం...

- ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ జగదీశ్
- కొన్నిరోజులుగా అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కదలికలు
- అప్రమత్తమైన పోలీసులు
- గత నెలలో మూడు ఇళ్లలో చోరీ



## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

# ట్రాక్టర్ బోల్తా నలుగు కూలీలు మృతి




## మణిపూర్ ముఖ్యమంత్రి

# బీరెన్ సింగ్ రాజీనామా

- మణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
- నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
- ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్
- సాయంత్రానికి రాజీనామా

**ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి** కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ...



ఫోన్ : 08514-221943

ప్రొ.. బెక్కం రాజారెడ్డి

NEELAKANTESWARA SEEDS CORPORATION

NS

నీలకంఠేశ్వర సీడ్స్ కార్పొరేషన్

సర్వే నెం. 322, డోర్ నెం. 5-449

అయ్యలూరు మెట్ట, కడప రోడ్.

చాబోలు గ్రామము, నంద్యాల (మం.)

నంద్యాల జిల్లా - 518 502,

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు.

## అనంతపురం జిల్లాలో దార్ గ్యాంగ్ కలకలం...

### ముగ్గురిని అరెస్ట్ చేశామన్న జిల్లా ఎస్పీ జగదీశ్

**ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి**

అనంతపురం జిల్లాలో గత కొన్ని రోజులుగా దార్ గ్యాంగ్ కలకలం రేగింది. మధ్యప్రదేశ్ కు చెందిన ఈ దార్ గ్యాంగ్ చోరీలు చేయడంలో ఆరితేరింది. అనంతపురం జిల్లాలో ఈ ముఠా సభ్యుల కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలువురు దార్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ పి.జగదీశ్ నేడు మీడియా సమావేశం నిర్వహించారు. దార్ గ్యాంగులోని ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరో ఇద్దరు పరారయ్యారని వెల్లడించారు. నిందితుల నుంచి రూ.90 లక్షల విలువైన ఆభరణాలు, రూ.19.35 లక్షల నగదు, 3 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దార్ ముఠా సభ్యులు గత నెలలో అనంతపురంలో మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారని ఎస్పీ వివరించారు. ఈ ముఠాలోని ఒక సభ్యుడిపై ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఏకంగా 32 కేసులు ఉన్నాయని వెల్లడించారు.

## తిరుమలకు కల్తీ నెయ్యికేసులో నలుగురి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్లో కేసు నమో దైంది. దీని పై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, ఏపీ పోలీసు అధికారులతో ఏర్పాటైన సిటీ ఇటీవల దర్యాప్తు ముమ్మరం చేసింది. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ ప్రభు, ఇతర సభ్యులు. గత మూడు రోజులుగా వైష్ణవి డెయిరీకి చెందిన డ్రైవర్లు. తితిదే సిబ్బందిని విచారించారు... అక్కడ వెల్లడైన సమాచారం ఆధారంగా విపిన్ జైన్, పొమిల్ జైన్, అపూర్వ చావడా, రాజు రాజశేఖరన్ లను ఆదివారం విచారణకు పిలిపించి ప్రశ్నించారు. ఏఆర్ డెయిరీ పేరుతో శ్రీవైష్ణవి డెయిరీ ప్రతిని దులే తితిదేకు నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకు న్నట్లు సిట్ తేల్చింది. ఏఆర్ డెయిరీ పేరును ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు, ఇతర పత్రాలు ఉపయోగించి టెండర్లలో పాల్గొనట్లు గుర్తించింది. అసలు భోలేబాబాకూ భారీ ఎత్తున నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని, ఆ సంస్థ మిగతా చోట్ల సేక రించి సరఫరా చేసిందని గుర్తించింది. వీటిపై సిట్ అధికారులు వేసిన ప్రశ్నలకు డెయిరీ ప్రతినిధులు సమాదా సమివ్వలేదు. భోలేబాబా నుంచి కిలో నెయ్యి రూ.355న్న కొను గోలు చేసి శ్రీవైష్ణవి డెయిరీ ఏఆర్ డెయిరీకి రూ.310,808 సరఫరా చేసినట్లు రికార్డుల్లో ఉంది. ఎక్కువ ధరకు కొని తక్కువ మొత్తానికి సరఫరా చేయడం ఎలా సాధ్యం? కల్తీ చేయలేదా? అని విచారణలో ప్రశ్నించగా, డెయిరీ ప్రతినిధులు స్పందించలేదని సమాచారం.

### పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ట్రాక్టర్ బోల్తా నలుగు కూలీలు మృతి !



**పల్నాడు ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి**

: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలి పని ముగించుకుని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ముప్పాళ్ల మండలం బొల్లవరం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను నత్తైనపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాద సమయంలో ట్రాక్టర్లో 25 మంది మహిళా కూలీలు ఉన్నారు.

# జలవనరుల శాఖలో ప్రాజెక్టుటూరిజం!

(మొదటి పేజీ తరువాయి)

కర్ణాటక రాష్ట్రం ఈ తరహా విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తోందని చెబుతున్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలోని సాగునీటి యాజమాన్య సంఘాల ద్వారా నీటి తీరువాను సక్రమంగా వసూలు చేయడం ద్వారా పూర్తిస్థాయిలో ఆదాయాన్ని పొందే వీలుంటుందని భావిస్తున్నారు. అలాగే పారిశ్రామిక సంస్థల నుంచి సెస్‌ను గరిష్ఠ స్థాయిలో వసూలు చేయడంపై దృష్టి సారించాలని యోచిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జల వనరుల శాఖ సిబ్బంది కోసం నిర్మించే కాలనీలను అభివృద్ధి చేయడం ద్వారా కూడా అదనపు ఆదాయం పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుకు తీసుకురావాలన్న యోచనలో జల వనరుల శాఖ ఉంది.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో జల వనరుల శాఖ ఏటా పది నుంచి పదిహేను వేల కోట్ల రూపాయల దాకా బడ్జెట్‌లో కేటాయింపులకు నోచుకోలేకపోతోంది. ఫలితంగా ఇప్పటికే నిర్మించిన ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణే భారంగా మారుతోంది. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఇతర ఆదాయ మార్గాలతో పాటు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సేకరించిన మిగులు భూమిని 'ల్యాండ్ బ్యాంక్'గా మార్చుకోవాలని నిర్ణయించింది. నిరుపయోగంగా వదిలేయడం వల్ల విలువైన ఆస్తి అన్యాక్రాంతమవుతోందని, ఇతర శాఖలు చేజిక్కించుకుంటున్నాయని చెబుతోంది. విజయవాడ, విశాఖపట్నం సహా ప్రముఖ నగరాలు, పట్టణాల్లో జల వనరుల శాఖకు చెందిన విలువైన భూములు, భవనాలను ఇతర శాఖలు సొంతం చేసుకున్నాయి.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు గాయపడ్డారని సమాచారం. ఘటనా స్థలం నుంచి కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో డీఆర్ జీ, ఎస్టీఎఫ్ బృందాలు ఆ చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడపడుతున్నాయి.ఇటీవల ఒడిశా-ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. కుల్హాడీఘాట్ లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. తాజాగా ఆదివారం చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో బీజాపూర్ జిల్లాలో 31 మంది మావోయిస్టులు మరణించారు. కాగా, తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సమాధానమివ్వలేదు.మహిళా మావోయిస్టులు ఉన్నారు. బస్తర్ బజీ పి. సుందర్రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లా పరిధిలో పోలీసు బలగాల పై దాడి చేసేందుకు మావోయిస్టులు



వ్యూహం రచించారు. ఇంద్రావతి నేష నల్ పార్క్ సమీప అటవీ ప్రాంతంలోకి పెద్దసంఖ్యలో చేరుకున్నారు. దీనిపై నిఘా వర్గాలకు సమాచారం అందడంతో బీజాపూర్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్కోర్స్, బస్తర్ ఫైటర్స్ బృందాల్లోని జవాన్లు సుమారు వెయ్యి మంది నాలుగు రోజుల నుంచి కూంబింగ్ చేపట్టారు. వీరికి నేషనల్ పార్క్ సమీప ఆటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం 8 గంటలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. వారు కాల్పులకు దిగ డంతో భద్రతా బలగాలు ప్రతిపాటించడం ప్రారంబిం చాయి. ఇరువర్గాల మధ్య మధ్యాహ్నం వరకు భీకర కాల్పులు జరిగాయి. కాల్పులు తగ్గాక 31 మంది మావో యిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతి చెందిన మావోయిస్టుల్లో ఇద్దరిని మద్దేడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్న, పశ్చిమ బస్తర్ డివిజనల్ కమిటీ కార్యదర్శి డివిజనల్ చేతనా నాట్యమంచ్ ఇన్చార్జి హుంగా కర్మగా గుర్తించారు.మిగిలినవారిని గుర్తిం వాల్సి ఉంది. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లలో ఎస్టీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ సరేశ్కు మార్ ధ్రువ్(410), డీఆర్డీ కానిస్టేబుల్ వసిత్ రౌతే(40) ఉన్నారు. ఎస్టీ 25 కాని స్టేబుళ్లు గులాబ్ మాండవి, జగ్గు కల్ము గాయపడగా.. హెలీకాప్టర్లో రాయ్పూర్ ఆసుపత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు ఉన్నతా దికారులు ఘటన స్థలంలో ఏకే-17 తుపాకులు, ఇన్సాస్, 308, 12 బోర్, బ్యారెల్ గ్రనేడ్ లాంచర్, ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రి అభ్యమయ్యాయి. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. తెలిపారు.ఎదురుకాల్పుల ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని మావోయిస్టుల రహి తంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి వారిని నిర్మూలిస్తామని 'ఎక్స్'లో పునరుద్ఘాటించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్




**హైదరాబాద్, ఫిబ్రవరి 9ఆంధ్ర ప్రగతి :**

రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికి 50న్న సీట్లను పెంచాలి. దీనివల్ల అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరుగుతాయి" అని సూచించారు. ఇదే సూచనను మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానానికి తాము వ్యతిరేకమని, ఇది ఒకే వ్యక్తి.. ఒకే పార్టీకి నిదర్శనమని.. ఇదే మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. "బీజేపీ, ప్రధాని మోదీ ప్రతిదాన్నీ తమ నియంత్రణలోకి తీసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ముప్పు. దీన్ని తిప్పికొట్టేందుకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి" అని పిలుపునిచ్చారు. హరియాణాలో కాంగ్రెసను కేజ్రీవాల్ దెబ్బతీశారని, అది ఆయనకు ఢిల్లీలో ప్రతికూలమైందని, అంతిమంగా బీజేపీ లబ్ధి పొందిందని అభిప్రాయపడ్డారు.

### రాష్ట్రాలపై పెత్తనానికి యత్నం

రాష్ట్రాలను తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మోదీ సర్కారు కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "రాష్ట్రం అనేది ఒక యూనిట్. రాష్ట్రాల సమాఖ్య ఈ దేశం. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను మోదీ విస్మరించలేరు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చి, తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని మోదీ ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు విద్యారంగంలో మార్పు లు అందుకు నిదర్శనం. భవిష్యత్‌లో రాష్ట్ర వర్సిటీల ఉపకులపతులను సైతం కేంద్రమే నిర్ణయించేలా నిబంధనలను మారుస్తున్నారు. నదుల అనుసంధా నం విషయంలోనూ రాష్ట్రాల అధికారాలను లాక్కొంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను రాజ్యాంగం స్పష్టంగా పేర్కొన్నా.. మోదీ మాత్రం అన్నీ తన చేతుల్లోకి తీసుకుంటున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అన్నది ఏ విధంగానూ సరైంది కాదు. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్నికలు వేర్వేరు. తప్పనిసరైతే 'ఒకే రాష్ట్రం.. ఒకే ఎన్నిక' నినాదంతో.. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, సహకార ఎన్నికలను నిర్వహించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ప్రజలు, రాజకీయపార్టీలు దీన్ని అర్థం చేసుకోవడం లేదని, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు.

### పీవీపై బీజేపీ వాట్సాప్ వర్సిటీ ప్రచారం

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ గౌరవం ఇవ్వలేదన్నది బీజేపీ, మోదీ వాట్సాప్ వర్సిటీ సృష్టించిన భావన మాత్రమేనని రేవంత్‌రెడ్డి అన్నారు. "పీవీని గ్రామపంచాయతీ సర్పంచ్ నుంచి ప్రధాని స్థాయికి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఏఐసీసీ అధ్యక్షుడిగా, కేంద్ర హెూంమంత్రిగా పనిచేశారు. వీరిద్దరినీ కాంగ్రె స్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోంది. పటేల్‌కు ఆరెస్సెస్ ముద్ర వేశారు. తామే పటేల్ వారసులమని బీజేపీ నేతలు చెప్పుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలిచ్చింది. నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి అయ్యారు. జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా పనిచేశారు. వాట్సాప్ వర్సిటీ ద్వారా బీజేపీ, మోదీ సృష్టించే మాయాజాలంలో ఎవరూ పడొద్దు" అని కోరారు.

### ప్రజలు మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదు

ఇటీవలికాలంలో ప్రజలు మూడోపార్టీకి అవకాశం ఇవ్వడం లేదని, అయితే అధికార పార్టీ, లేదంటే విపక్షం వైపు మొగ్గుచూపుతున్నారని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఢిల్లీ ఎన్నికలు కూడా ఓ జాతీ య, మరో ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైందని గుర్తుచేశారు. "ప్రజలు తమ ఓటు వృథా కావొద్దని భావిస్తున్నారు. దాంతో.. రెండు పార్టీల మధ్యే ఎన్నికలు కేంద్రీకృతమవుతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎసకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారం చేసినా.. బీజేపీకి 13న్న ఓట్లే వచ్చాయి. నిజానికి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన రెండు ఉప ఎన్నికల్లో బీజేపీనే గెలిచింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసకు డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు 40శాతానికి పెరిగింది. అధికారంలోకి వచ్చింది" అని చెప్పారు. ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందని రేవంత్ అభిప్రాయపడ్డారు. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోదీ పేరుతో ఓట్లడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి పేరుతో ఓట్లడిగితే.. ఓటర్లు అగ్రకులాన్ని చూస్తారు. తాము బీసీలమని, రేవంత్‌కు ఎందుకేయాలని అడుగుతారు. అదే సోని యా పేరుతో ఓట్లడిగితే.. కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం" అని వివరించారు.

### ట్రిలియన్ డాలర్ల జీఎసడీపీనే లక్ష్యం

తెలంగాణ జీఎసడీపీ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామన్నారు. "తెలంగాణ రా ష్ట్రాన్ని హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చా ర్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెకార్టుతో 100న్న నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందులో ఏఐ సిటీ ఉంటుంది. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ నిర్మిస్తున్నాం. దావోసలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేప ట్టాం. మూసీ ఒడ్డున 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నాం. మాకు తీరప్రాంతం లేదు. అందుకే.. డ్రైపోర్టులను నిర్మిస్తాం. వాటిని ఏపీలోని సీపోర్టులతో లింక్ చేస్తాం. హైదరాబాద్ వృద్ధి చెందితే.. తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. రీజనల్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రైల్వేను నిర్మించాలని నిర్ణయించాం. ఇటీవల ఎనర్జీ పాలసీని తీసుకొచ్చి, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీల అమ్మకాల్లో తెలంగాణ తొలిస్థానంలో ఉంది. 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీగా మారుస్తున్నాం. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందంజలో ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు.

### ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినం!

సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దాన్ని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపైనా తీర్మానం చేశామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే ప్రకారం అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, గ్లోబల్ ఏఐ యూసేజ్ నివేదిక ప్రకారం ఏఐలో తామే మొదటి స్థానంలో ఉన్నామని గుర్తుచేశారు. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ టాప్‌లో ఉందని, 2035 కల్లా తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారితే.. అది దేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని ఆయన ప్రశ్నించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక.

## జిల్లా స్థాయి చదరంగం పోటీలు.

### -నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది: డాక్టర్ రవి కృష్ణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:** ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు ప్రముఖ ఎముకలు కీళ్ల నిపుణులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, టోర్నమెంట్ స్పాన్సరర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అంకితభావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,నంద్యాల పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ పద్మనాభరెడ్డి, గవర్నమెంట్ డైరెక్టర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, కోశాధికారి నాగ శ్రీనిష్,నేషనల్ ఆర్బిటర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు జయంత్, శివుడు, ఓబులేసు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:**
పురుషుల విభాగంలో హర్షవర్ధనాచారి,మణికుమార్ నిఖిలేష్, నీలేస్ వరస స్థానాలు సాధించగా,మహిళల విభాగంలో దీక్ష శ్రీ,శాలిని,సాయి అక్షర, ఉమాదేవి మొదటి నాలుగు స్థానాలలో విజేతలుగా నిలిచారు.
వివిధ అకాడమీలు, పాఠశాలల నుండి భానుతేజ రెడ్డి, హరిప్రియ, తనీష్, మోక్షజ్ఞ నాయక్, సుమంత్, విజయ్, హర్షిత్,లక్ష్మీ చైతన్య రెడ్డి విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు.

## జిల్లా పోలీసు శాఖలో క్రీడా పోటీలు ప్రారంభం.

### -మైదానంలో సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు బౌలింగ్,బ్యాటింగ్ , ఫీల్డింగ్ లలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఫిబ్రవరి 09: పోలీసు ఉద్యోగులలో మధ్య ఐకమత్యానికి క్రీడాలే ప్రతీకగా నిలవాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ప్రారంభించారు. ఆదివారం వెంకటేశ్వరపురం వద్దగల ఎస్ డి ఆర్ స్కూల్ గ్రౌండ్ నందు ఆళ్లగడ్డ, డోన్, సబ్ డివిజన్ల మధ్య మరియు మినిస్టీరియల్ స్టాప్, జిల్లా సాయుధ బలగాల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొని గ్రౌండ్ నందు సిబ్బందితో పాటు బౌలింగ్ ,బ్యాటింగ్ ,ఫిల్డింగ్ చేస్తూ పోలీస్ సిబ్బందిలో ఉత్సాహం కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్ మొదలగు గేమ్ లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ఈ ఐకమత్య క్రీడా పోటీలలో ఆళ్లగడ్డ ,నంద్యాల ,ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్లకు చెందిన పోలీసులు సిబ్బంది మరియు జిల్లా సాయుధ బలగాల సిబ్బంది , హెూంగార్డ్స్ తదితర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడా పోటీలలో వివిధ పోలీసు జట్లు ఎంతో ఉల్లాసంగా, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీ పడడం వలన సిబ్బందిలో ఉన్నటువంటి పని ఒత్తిడి తగ్గి మానసిక వికాసం కలగడమే కాకుండా, విధులను అంకితభావంతో నిర్వహించడం జరుగుతుందని మరియు శరీర దృఢత్వం ఏర్పడడం జరుగుతుంది జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మరికొందరు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

### -ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఫిబ్రవరి 09: ఆదివారం నాడు, రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా, శ్రీశైలం 2వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది, దీనికి డి.ఎస్.పి ఆత్మకూర్ రామాంజి నాయక్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ఎస్ఐ హాజరయ్యారు. సుండిపెంట నుండి ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు మరియు రవాణా నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని డ్రైవింగ్ చేయు సమయంలో క్రమశిక్షణ, ఓర్పు మరియు మర్యాదను పాటించాలని డ్రైవర్లను కోరారు. భక్తులు అధికంగా తరలివస్తుండటంతో రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఆయన అదనపు జాగ్రత్త వహించాలని తెలియజేశారు. అనంతరం సైబర్ నేరాల అవగాహన మరియు మహిళలాపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ.

### -24 కేసులు నమోదు....26,295/- రూపాయల జరిమాన

### -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఫిబ్రవరి 09: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మరియు నంద్యాల సబ్ డివిజన్ డి.ఎస్.పి మంద. జావలి ఆల్ఫోన్స్ సూచనలతో మైనర్ డ్రైవింగ్ సమస్యను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్ సందర్భంగా, 24 కేసులు నమోదు చేయబడ్డాయి మరియు ఉల్లంఘనలకు మొత్తం రూ. 26,295/- జరిమానాలు విధించబడ్డాయి. అదనంగా, తల్లిదండ్రులు మరియు మైనర్ డ్రైవర్లతో ఒక అవగాహన సెషన్ నిర్వహించబడింది, అక్కడ మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే తీవ్రమైన పరిణామాల గురించి వారికి తెలియజేయబడింది. చట్టపరమైన చిక్కులు, ప్రమాదాల ప్రమాదాలు మరియు మైనర్లకు మరియు ప్రజలకు సంభవించే ప్రమాదాలను వివరంగా వివరించారు. వారి భద్రత మరియు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతను అర్థమయ్యేలా వివరించారు. రహదారి భద్రతలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఈ రకమైన స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

### -మంచి పౌరులుగా సమాజంలో మెలగాలి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 09: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## విజయవంతమైన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు..!

### -నందమూరి తారక రామారావు చిత్రం వేయడంపై పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ.

-జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.ఆర్ గోవిందరెడ్డి స్మారక పోటీలు.
-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంబగిరి రాజు స్మారక పురస్కారాలు.
-ప్రథమ బహుమతి రెండు గ్రాముల బంగారు పతకం.
-ద్వితీయ, తృతీయ బహుమతులుగా బంగారు పూత వెండి పతకాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:
జాతీయ ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీత స్వర్గీయ ఎం.ఆర్. గోవిందరెడ్డి స్మారకార్థం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ చిత్రకళాకారుడు కంబగిరి రాజు స్మారక జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలు ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.
గోవిందరెడ్డి ఏర్పాటుచేసిన మూల నిధి పై వచ్చే వడ్డీతో నిర్వాహక కమిటీ సభ్యులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిత్తలూరి రాంప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ కళారత్న పురస్కార గ్రహీత చింతలపల్లి కోటేష్ ల నిర్వహణలో ప్రతి ఏటా గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ చిత్రలేఖన పోటీలు ఈ సంవత్సరం స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటాన్ని వేయడంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో జిల్లా నలుమూలల నుండి 165 మంది బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని కుంచెలతో తీర్చిదిద్ది,రంగులు వేశారు.
పోటీ అనంతరం కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, గ్రీన్ సొసైటీ అధ్యక్షులు శ్రీనిధి రఘువీర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల ఏవో ప్రగతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటాన్ని వేయటంలో బాలలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలలు ఎన్టీఆర్ ముఖచిత్రాన్ని అద్భుతంగా బొమ్మలు వేశారని ప్రశంసించారు. గోవిందరెడ్డి చిత్ర కళను ప్రోత్సహించడానికి రెండు లక్షల రూపాయలతో మూల నిధి ఏర్పాటు చేయడం ఆయన కళాభిరుచికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. చిత్రలేఖనం అతి పురాతనమైన కళలలో ఒకటి అని, రాతి యుగం లో గుహలలో ఆదిమానవుడు బొమ్మలు వేయడం దగ్గర నుండి చిత్రలేఖనం అనేక రూపాలుగా విశ్వవ్యాప్తంగా విస్తరించిందన్నారు. రాజా రవి వర్మ, దామెర్ల రామారావు, నందలాల్ బోస్, దేవి ప్రసాద్ రాయ చౌదరి, బాపు తదితరులు భారతీయ చిత్ర కళ ను విశ్వవ్యాప్తం చేశారన్నారు.
ఈ సందర్భంగా చిత్రలేఖన కళకు విశేష కృషి చేసిన విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిత్రలేఖన ఉపాధ్యాయులు పత్తి రంగనాథ్ లను నిర్వాహకులు సత్కరించారు. బహుమతి ప్రధానోత్సవం ముందు ప్రముఖ గాయకులు ప్రభాకర్, కళ్యాణి పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. పాల్గొన్న వారందరికీ శ్రీనిధి రఘువీర్ భోజన వసతి ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిత్తలూరి రాంప్రసాద్, చింతలపల్లి కోటేష్ లతో పాటు రామకృష్ణ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి,శ్రీనిధి రఘువీర్, సిద్ధాంతి శశి భూషణ్ శర్మ, ప్రముఖ గాయకుడుప్రభాకర్,గాయకురాలు కళ్యాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి ,విశ్రాంత తెలుగు అధ్యాపకులు భాస్కర రెడ్డి, డ్రాయింగ్ మాస్టర్లు, వెంకటేశ్వర రాజు, వెంకటేశ్వర్లు,రంగనాథ్, వెంకి తదితరులు పాల్గొన్నారు.

**బహుమతి విజేతలు:**
పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రథమ బహుమతిగా 20వేల రూపాయలతో చేయించిన రెండు గ్రాముల బంగారు పతకం గురు రాఘవ కార్తీక్ అందుకోగా,ద్వితీయ బహుమతి సాధించిన గణేష్ బంగారు పూత పూసిన 20 గ్రాముల వెండి పతకం, తృతీయ బహుమతిగా రాగ చైత్ర బంగారు పూత పూసిన 10 గ్రాముల వెండి పతకం అందుకున్నారు.
ప్రభుత్వ పాఠశాలల విభాగంలో లిఖిత్,కావ్య శ్రీ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి వెండి పతకాలను అందుకున్నారు. 10 ప్రత్యేక జూరీ బహుమతులు అందుకున్న వారు: సాహిత్, నిత్యశ్రీ, కార్తీక్, ఆది రేవంత రెడ్డి, విరాట్, అఖిల్ తేజ,జగత్ యాదవ్, రవితేజ, అస్మిత, భానుతేజ.

## ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి.

సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 2,279 మంది విద్యార్థులు.
-పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించండి.
-సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:**
సంక్షేమ వసతి గృహాలలో వుంటూ పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 2,279 విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను అందజేస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్ బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, స్కేల్ తదితర మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ఉద్బోధించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 2,279 విద్యార్థినీ



విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతతో పాసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. "శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విబాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.



# ఓటీటీలో కిచ్చా సుదీప్ లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్


రక్త చరిత్ర-1,2 సినిమాలతో మొదటిసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడు కిచ్చా సుదీప్. ఆ తర్వాత రాజమౌళి ఈగ సినిమాతో టాలీవుడ్ లోనూ ఫేమస్ అయిపోయాడు. ప్రభాస్ బాహుబలి, చిరంజీవి సైరా నరసింహారెడ్డి సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించి తెలుగు ఆడియెన్స్ కు చేరువైపోయాడీ స్టార్ హీరో. అందుకే తన కన్నడ సినిమాలను కూడా డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు సుదీప్. అలా రిలీజ్ చేసిన విక్రాంత్ రోణ తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇదే క్రమంలో కిచ్చా సుదీప్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్. విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య, ఉగ్రం మంజు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గత ఏడాది డిసెంబరు 27న కన్నడతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మ్యాక్స్ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. సుదీప్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మ్యాక్స్ ఆడియెన్స్ ను బాగా మెప్పించింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. థియేటర్లలో ఆడియెన్స్ ను మెప్పించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మ్యాక్స్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. తాజాగా సుదీప్ సినిమా ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మ్యాక్స సినిమా స్ట్రీమింగ్ రానుంది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జీ5 బదులిస్తూ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మ్యాక్స్ మూవీ స్ట్రీమింగ్ కానుందని తెలుస్తోంది.

# ఎన్టీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ



బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్త్రీ 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఐటమ్ సాంగ్‌కు గ్రీన్ ఇచ్చేసిందట. చిత్రపరిశ్రమలో భారీ క్రేజ్ ఉన్న ఆమెకు ఐటమ్ సాంగ్స్‌లో నటించమని ఇప్పటికే భారీ ఆఫర్స్ వచ్చాయి. కానీ, ఆమె సున్నితంగానే వాటికి నో చెప్పింది. అయితే.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ బాలీవుడ్ మూవీ వార్2లో ఆమె స్టెప్పులు వేయనుందని తెలుస్తోంది. 'సాహో'తో తెలుగు వారికి పరిచయమైన శ్రద్ధా కపూర్‌కు టాలీవుడ్‌లో కూడా భారీగానే అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె మంచి డ్యాన్సర్ కూడా.. అయితే, 'పుష్ప2'లో ప్రత్యేక పాట కోసం చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆమె నో చెప్పారని కూడ వార్తలు వచ్చాయి. ఫైనల్‌గా ఆ ఛాన్స్ శ్రీలీల దక్కించుకుంది. ఇప్పుడు వార్2 సినిమాలో శ్రద్ధా కపూర్ ఒక ఐటమ్ సాంగ్‌లో కనిపించనుందని గట్టిగానే వినిపిస్తుంది. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్‌గా జరుగుతోంది.

అల్లు అర్జున్ పుష్ప2 చిత్రానికి నో చెప్పిన శ్రద్ధా కపూర్.. ఎన్టీఆర్, హృతిక్‌తో కలిసి స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సినీప్రియుల్ని ఉర్రూతలూగించేలా ఆ సాంగ్ ఉంటుందని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉందని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## రెండు రోజులకు 'తండేల్' కలెక్షన్స్..

# బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే

బాక్సాఫీస్ వద్ద తండేల్ రెండో రోజు కూడా భారీ కలెక్షన్స్ సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం ఉండనుందని బాక్సాఫీస్ లెక్కలు చెబుతున్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌కు దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తోడైతే ఎలా ఉంటుందో తండేల్ విజయం చూపుతుంది. నాగచైతన్య, సాయి పల్లవి జోడిపై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు రూ. 21.27 కోట్లు రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం వీకెండ్ కావడంతో బాక్సాఫీస్ వద్ద తండేల్ దెబ్బ బలంగానే పడింది. రెండురోజులకు గాను రూ. 41.20 కోట్లు రాబట్టింది. ఇంకా ఆదివారం సెలవు రోజు ఉంది కాబట్టి సులువుగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు, అల్లు అరవింద్ ఈ మూవీని నిర్మించారు. సినిమా విడుదలకు ముందే తండేల్ పాటలు, డైలాగులతో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. సినిమా బాగుందని పాజిటివ్ టాక్ రావడంతో టికెట్ల బుకింగ్‌లో వేగం పెరిగింది.